అనుమతులు అనే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలి

వామపక్ష, రైతు కూలీ, గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మండలం నర్సిపురం పంచాయతీ హెచ్.కారాడవలస రెవెన్యూ పరిధిలోని "ఎలుగుల మెట్ట" కొండపై ఎటువంటి క్వారీ గ్రానైట్ తవ్వకాలు అనే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలని వామపక్ష, రైతు కూలీ, గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు, సమీప గ్రామాల యువకులు డిమాండ్ చేశారు..ఈ మేరకు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమీప గ్రామాల ప్రజల బ్రతుకులు, భవిష్యత్తు నాశనం చేసే ఎటువంటి తవ్వకాలు వద్దని కోరారు. వ్యవసాయం, పర్యావరణానికి, త్రాగునీరు, ఆరోగ్యం, పశు పోషణ లేకుండా చేసే ఎటువంటి తవ్వకాలకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్వీఎస్ కుమార్, బుడితి అప్పలనాయుడు (ఎపి రైతు సంఘం), పి. శ్రీను నాయుడు (రైతు కూలీ సంఘం), పోలా రమణి (ప్రగతిశీలా మహిళా సంఘం), పాలక రంజిత్ కుమార్ (గిరిజన సంక్షేమ సంఘం), కొల్లి సాంబమూర్తి (సిపిఎం), పి.సంగం (సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ) వంగళ దాలినాయుడు (కాంగ్రెస్) సింహాద్రి కిరణ్ (ఎఐవైఎఫ్), సమీప గ్రామాల యువకులు వి.గంగరాజు,పి. సంతోష్ కుమార్, డి.పృథ్వీనాయుడు, ఎ. రాజేష్, ఆర్.అప్పలనాయుడు, కె.సీతారాం, వై.వెకటేష్, డి.ప్రశాంత్, సూధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే సమస్యలు పరిష్కారం చేయాలి : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) ద్వారా అందిన వినతులు సత్వరమే పరిష్కారం కావాలని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి పనికిరాదని అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈకార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డిలతో కలిసి జేసీ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు,రెవెన్యూ,పౌర సరఫరాల సేవలు,గృహాల మంజూరు, పింఛన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూవివాదాలు తదితర సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ జేసీకి తమ అర్జీలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఐటీడీఏ ఆధ్వర్యంలో పాలకొండ ఏరియా ఆసుపత్రి ద్వారా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి గ్రామీణ యువత, కాలేజీ విద్యార్థులు స్పందించి రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి 72 మంది హాజరవ్వగా 70 మంది నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం లభించక గిరిజనులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిని అధిగమించడానికే ఈ రక్తదాన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి పతకం మరియు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డిప్యూటీ డిఎంహెచ్ వో కె.విజయపార్వతి, పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ చిరంజీవి, ఇతర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మతపరమైన భావోద్వేగాలకు లోను కావద్దు : సీఐ రంగనాథం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : శాంతి భద్రత పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని, పోలీస్ శాఖకు సహకరించి ప్రశాంత వాతావరణంలో జీవించాలని, ఎక్కడా కూడా ఆవేశానికి లోనై మతపరమైన భావోద్వేగాలకు గురికా వద్దని రూరల్ సీఐ పీ.రంగనాథం ప్రజలను సూచించారు. సోమవారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మండలం బాల గొడవ గ్రామంలోని దుర్గాదేవి ఆలయంలో ఇటువంటి విధ్వంసాలు, విగ్రహ ధ్వంసం, హుండీ చోరీ వంటి ఘటనలు జరగలేదని ఇందుకోసం నేరుగా తానే క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకున్నానని అలాగే గ్రామస్తులు గ్రామ సర్పంచ్ తో మాట్లాడడం జరిగిందని వివరించారు. గతంలో అమ్మవారి విగ్రహం ఎడమచేయ 2022 ఏడాదిలో విరగడంతో అప్పట్లో మరమ్మత్తులు చేశారని ప్రస్తుతం అదే మరమ్మత్తులు మరల అదే ఎడమ చేయా విరిగిందని అంతేతప్ప ఇందులో ఎటువంటి దాడులు విగ్రహ ధ్వంసం వంటివి చోటు చేసుకోలేదని వివరించారు. అంతేకాకుండా ఆలయానికి తలుపులకు తాళాలు వంటివి ఏవి ఉండవని హుండీలో కూడా ఎటువంటి చోరీ జరగలేదని వివరించారు. ఈ సంఘటనలో ప్రజలు గాని, భక్తులు గాని ఎక్కడా కూడా భావద్వేగాలకు గురి కావద్దని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని, ఎవరు కూడా మతపరమైన వివాదాలకు తెర తీయొద్దని సూచించారు. సమాజంలో ఎక్కడైనా చిన్న చిన్న అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని బాల గొడవ విషయంలో ఎటువంటి ఆందోళన చందనవసరం లేదని అన్నారు. ఇప్పటికే పోలీస్ శాఖ పరంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించి వాస్తవాలను తెలుసుకున్నామని శాఖ పరంగా కూడా ప్రత్యేక నిఘా ఉంచామని వివరించారు ఈ సమావేశంలో ఆయనతో పాటు రూరల్ ఎస్సై సంతోష్ కుమారి ఉన్నారు.

తెదేపాలో చేరిన వైసీపీ నాయకులు...ఎమ్మెల్యే సమక్షంలో పసుపు కండువా

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని ఎం ఆర్ నగరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొందరు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ సర్పంచ్ వంగపండు లక్ష్మి, త్రినాధ ఆధ్వర్యంలో గురువారం వైసీపీ నాయకులు తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరందరికీ స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆహ్వానం పలుకుతూ పార్టీలోకి తీసుకున్నారు. పార్టీలో చేరిన వారికి పసుపు కండువా వేసి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ మంచి అవకాశం ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని వాటిని చూసి ఆకర్షితులై పార్టీ తీర్థం తీసుకున్నట్లు సూరి నాయుడు, జగ్గు నాయుడు కుటుంబీకులు వెల్లడించారు. ఈ చేరికల్లో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు బోను చంద్రమౌళి, గొట్టపు వెంకట్ నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రజాదర్బార్‌లో ప్రతి సమస్య పరిష్కారం : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కారం చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర వెల్లడించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం అయినా ప్రజా దర్బార్ నిర్వహించి నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజల వినతులను అందుకున్నారు. సాధ్యమైనంత వరకు వాటిని అధికారులు దృష్టికి అప్పటికప్పుడు తీసుకు వెళుతూ పరిష్కార మార్గం చూపారు.

ఉద్యోగాలు తొలగింపు ఆలోచన మానుకోవాలి

విశాలాంధ్ర - బెలగాం : గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని తొలగించాలనే ఆలోచన ప్రభుత్వం మానుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు గత 15-20 సంవత్సరాల క్రితం నుండి చాలీచాలని జీతంతో గిరిజన విద్యార్థులకు చదువులు చెబుతున్నారని వారిని తొలగించాలని చూస్తే ఉద్యమం తప్పదని స్పష్టం చేశారు. డిఎస్సీలో ఈ పోస్టులు చూపినప్పుడే పోరాటం చేసారని, 45 రోజులు సమ్మె సందర్భంగా మీ ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా డిఎస్సీ ఉంటుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చెప్పారని, ఐతే ఇప్పుడు మరలా ఆ పోస్టులు డిఎస్సీలో చూపించడం సరైనది కాదని రంజిత్ కుమార్ అన్నారు.

పిటీషన్లకు పరిష్కారం చూపండి ఏఎస్పీ అంకిత సురాన

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన నిర్వహించారు. జిల్లా ఎస్పీఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏఎస్పీ అంకిత సురాన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 10 గ్రీవెన్స్ స్వీకరించి అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కొన్నారు. ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్టపరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీతో పాటు డిసిఆర్బీ సిఐ ఆదామ్, ఎస్సై రమేష్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : తిరుమల తిరుపతిలో జరుగుతున్న చట్టసభల మహిళ సాధికార కమిటీల జాతీయ సదస్సులో పాల్గొన దానికి వెళ్లిన ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎంఎల్ఏ తోయక జగదీ శ్వరి సోమవారం నాడు కలియుగ అవతార పురుషుడు, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తోటి ఎమ్మెల్యేలు, కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

నేడు మండల సమావేశం

విశాలాంధ్ర - సీతంపేట : మండల సర్వ సభ సమావేశం నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ఐటీడీఏ ప్రాంగణంలో గల వెలుగు సమావేశ మందిరంలో ఎంపీపీ బిడ్డక. ఆది నారాయణ అధ్యక్షతన ఎంపీటీసీలు సర్పంచులతో నిర్వహించబడును అని ఎంపీడీవో బిబి మిశ్రో పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మండల సమావేశానికి సంబంధిత అధికారులు అంతా పూర్తి సమాచారంతో సకాలంలో హాజరవ్వాలని తెలిపారు.

ఈ నెల 17 నుంచి వాహనమిత్ర దరఖాస్తుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : వాహనమిత్ర పథకంకొరకు ఈనెల 17నుంచి గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. అక్టోబరు 1న వాహనమిత్ర ప్రారంభం కానుందని, ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. సొంత ఆటో కలిగిన డ్రైవరకు వాహన మిత్ర వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఏపీలో రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని,దరఖాస్తుదారు ఆటో రిక్షా, లైట్ మోటార్ వాహనాన్ని నడపడానికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. వాహనం ఏపీలో రిజిస్టర్ కాబడి, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ వంటి సర్టిఫికే ట్లు ఉండాలని, ఆటో రిక్షా విషయంలో ఫిట్నెస్ సర్టిఫికేట్ లేక పోయినా 2025-26 సం.రంకు అనుమ తిస్తారు. అయితే ఒక నెలలోపు ఆ సర్టిఫికేట్ ను పొందాల్సి ఉంటుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉండాలి/రేషన్ కార్డు కలిగి ఉండాలని, దరఖాస్తుదారు లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగి/ పెన్షనర్‌గా ఉంటే అనర్హులన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు మినహాయింపు ఉంటుందని,ఇంటి విద్యుత్తు వినియోగం నెలకు 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలని, దరఖాస్తు తేదీకి ముందు 12 నెలల సగటున లెక్కిస్తారన్నారు. వాహనాలకు ఎలాంటి పెండింగ్ బకాయిలు, చలాన్లు ఉండరాదని, మాగాణి అయితే 3 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాలలోపు ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో 1,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ నివాస, వాణిజ్య నిర్మాణం ఉండరాదన్నారు. మరిన్ని వివరాలకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విశ్లేషిస్తారని కలెక్టర్ వివరించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి : డాక్టర్ జగదీష్

విశాలాంధ్ర - చింతపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బలపం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగదీష్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ పంచాయతీలోని దిగ జనభ గ్రామంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఆ పంచాయతీలోని 33 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలు, బురదమయమైనప్పటికీ వైద్య సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లి వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు వైద్యాధికారి డాక్టర్ జగదీష్ వైద్య సేవలు అందించారు. అదే క్రమంలో వైద్య సేవలు పొందేందుకు వచ్చిన పలువురికి హిమోగ్లోబిన్ (హెచ్ బి) వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న రోగులకు వైద్య సేవలు అందించడంతోపాటు అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జగదీష్ మాట్లాడుతూ అకాల వర్షాలు, వాతావరణ మార్పుల కారణంగా ప్రబలుతున్న వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలని, నిల్వ ఉన్న పదార్థాలను భుజించరాదని సూచించారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే గ్రామంలోని ఆశా కార్యకర్తల దృష్టికి తీసుకువచ్చి వారి ద్వారా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరుకుని మెరుగైన వైద్య సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అమ్మాజి, సచివాలయం ఏ ఎన్ ఎం సోములమ్మ, వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

గోమంగిలో మండలం ఏర్పాటు చేయాలి : జాగరపు పవన్

విశాలాంధ్ర - పెదబయలు : గోమంగి పంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం వల్ల 17 పంచాయతీల ప్రజలకు న్యాయం జరుగుతుందని గోమంగి పంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి అని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల చర్యలు తీసుకుంటామని మండల జనసేన నాయకుడు జాగరపు పవన్ అన్నారు సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోమంగి పంచాయతీ పెదబయలు మండలానికి కేంద్ర బిందువుగా ఉన్నందున గోమంగిలో మండలం చేసినట్లయితే చుట్టూ ప్రక్కల 17 పంచాయతీలకు వైద్యం విద్య రోడ్డు 24 గంటలు కరెంటు అందుబాటులో ఉంటుందని ఎంప్లాయిమెంట్ పెరుగుతుందని ఉపాధి అవకాశాలు పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు జామి గూడ ఇంజరి గిన్నెలకోట బొంగరం కొరవంగి పంచాయతీ ప్రజలు పెదబయలు మండల కేంద్రానికి రావాలంటే సుమారు 50 కిలోమీటర్లు రావాల్సి ఉంటుంది. మండలం ఒరిస్సా బోర్డర్ కు ఆనుకొని ఉండడం వలన మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి గోమంగి నూతన మండలం గా ఏర్పాటు చేయాలని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి వినయ పూర్వకంగా కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే జనసేన పార్టీ నాయకుడిగా గోమంగి చుట్టుప్రక్కల ప్రజల కష్టాలు బాధలు తెలిసిన వ్యక్తిగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని జాగరపు పవన్ తెలిపారు.

గోమంగిలో మండలం ఏర్పాటుకు కృషి చేయాలని వినతి

విశాలాంధ్ర - పెదబయలు : సోమవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం గారికి గోమంగి మండల సాధన సమితి. గోమంగిలో మండలం ఏర్పాటుకు కృషి చేయాలని, తన నివాసంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్యలింగం మాట్లాడుతూ గోమంగి మండల సాధన సమితి మండలం కావాలని చేస్తున్నాను పోరాటం న్యాయబద్ధమైన అని, నేను కూడా అధికారులు దృష్టికి తీసుకు వెళ్తా నా తరపున ప్రభుత్వానికి లెటర్లు కూడా రాస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, మాట్లాడుతూ గోమంగిని ప్రత్యేక మండలం గా ఏర్పాటు చేయాలని, అనేక ఉద్యమాలు నడిచిందని, గోమంగి మండలం ఏర్పడితే 17 పంచాయతీల విద్య,వైద్యం మరియు మారుమూల ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని, మండలం ఏర్పాటుకు తమ వంతు సహకారం పూర్తిగా అందించాలని కోరడం జరిగిందనారు. ఈ కార్యక్రమంలో పెదబయలు జడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు, మాజీ ఎంపీపీ జెర్సింగి సూర్యనారాయణ, కొమ్మా అనంత పద్మనాభం,కూడ రాధాకృష్ణ , జామిగూడా సర్పంచ్ తెరవాడ వెంకటరావు, గుల్లేలు మాజీ సర్పంచ్, నాగరాజు, చిక్కుడు కోటిబాబు,సిదెరి లక్ష్మీ నాయుడు, చిక్కుడు సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండల కేంద్రంలోని చోరీకి గురైన కిరాణా దుకాణం దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రం కేజీబీవీ పాఠశాల సమీపంలో ఉన్న కిరాణా దుకాణం ఈనెల 13వ తేదీ శనివారం రాత్రి కిరాణా దుకాణంలో చోరీ చేసేందుకు గుర్తుతెలియని దుండగులు ప్రయత్నించారని ఆ విషయంపై స్థానిక పోలీసులకు కూడా సమాచారం చెప్పినట్లు కిరాణా దుకాణ యజమాని శెట్టి మల్లేశ్వరరావు అన్నారు. మరల ఆదివారం 14వ తేదీన రాత్రి గుర్తుతెలియని దుండగులు కిరాణా దుకాణం తలుపుల గడలను చిదగ్గొట్టి దుకాణంలో ఉన్న సామా గ్రిలను తీసుకుపోయి, మిగతా సామాగ్రిలను చల్లచెదరం చేసి సామాగ్రిను అపహరించుకు పోయారని బాధితుడు మల్లేశ్వరరావు చెప్పారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు తెలిపారు.

ఢిల్లీలో కేంద్ర జల శక్తి బృందాన్ని కలసిన నిర్వాసితులు

విశాలాంధ్ర - దేవీపట్నం : నిర్వాసితుల సమస్యలపై ఢిల్లీ కేంద్ర జలశక్తి మంత్రిని కలిసిన సిపిఐ(యం) బృందం. సిపిఎం రాజ్యసభ పార్ల మెంట్ పక్ష నాయకుడు జాన్ బ్రిట్టాస్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.సురేంద్ర, పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన్న. కిరణ్, ధర్మల. రమేష్ తదితరులు ఉన్నారు. పోలవరం నిర్వాసిత గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసుకోవడం కోసం ఉన్నత స్థాయి కమిటీనిఏర్పాటు చేసి, నిర్వాసితుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం అతిత్వరలోనే కమిటీని ముంపు ప్రాంతాల్లో పర్యటనకు పంపిస్తానని సిపిఎం బృందానికి మంత్రి హామీ ఇచ్చారు.

సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఈనెల 17న బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో ఇమ్మానియేల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు మండల వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తగు సమాచారముతో తప్పక హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి : దామోదర్

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని పోతంగి పంచాయితీ యువ నాయకుడు దామోదర్ అన్నారు. మండల కేంద్రంలోని చెడు వ్యసనాల వల్ల జరిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అనేక మంది యువత చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. అనేకమంది యువత మాదక ద్రవ్యాలకు బానిసై రోజు రోజు వారి ఆరోగ్యం క్షీణించుకుపోయి మృతి చెందే అవకాశం ఉంటుందని యువతకు ఆయన చెప్పారు. యువత క్రీడలపై దృష్టి పెట్టి వారి భవిష్యత్తును వారే బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని చెప్పారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసమని ప్రతి యువత క్రీడల పట్ల దృష్టి పెట్టినట్లయితే ఆరోగ్యంగా ఉండి వ్యసనాలకు దూరంగా ఉండొచ్చు అని యువతకు చెప్పారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ముంపు మండలాల పర్యటన రద్దు

విశాలాంధ్ర - ఎటపాక : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పర్యటన రద్దయి నట్లు సీపీఐ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము పేర్కొన్నారు. ఈనెల 16న ముంపు మండలాలైన ఎటపాక, చింతూరు, విఆర్ పురం, కూనవరం మండలాల్లో పర్యటన ఉందని తెలిసిన విషయం విదితమే అనివార్య కారణాల వల్ల పర్యటన రద్దయినట్లు డివిజన్ నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు.

17న వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించ నున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లకు నూతన కమిటీల నియామకం జరిగిన విషయం తెలిసిందే అన్నారు.

అంకితబావ విధులతోనే గిరి అభివృద్ధి సాధ్యం : ఎంపీపీ ఈశ్వరి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : గిరిజన అభివృద్ధి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించి గిరిజనులకు అవసరమైన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి చేసినప్పుడే గిరిజన అభివృద్ధి సాధ్యపడుతుందని మండల ఎంపీపీ బాకా ఈశ్వరి అభిప్రాయపడుతూ అధికారులకు సూచించారు. ఇక్కడి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల ఇన్చార్జి ఎంపీడీవో మూర్తి పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు గిరిజన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధి నికాంక్షిస్తూ ప్రతిఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ పలువురు అధికారుల నిర్లక్ష్యాల కారణంగా అభివృద్ధి బాటలు కాన రావడం లేదని ఆమె చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులు విధి నిర్వహణల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించి గిరిజన అభివృద్ధిపై మొగ్గు చూపాలని ఆమె అన్నారు. గిరిజన విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ విద్యార్థిని విద్యార్థుల అవసరార్థం నిర్మాణాలు చేపట్టాల్సిన పాఠశాల భవనాలకై ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సంబంధిత అధికారులు వినియోగించినప్పటికీ పూర్తి దశ నిర్మాణాలకు చేరువ కాకుండా ఆయా పవనాలు అర్ధాంతరంగా మధ్యలోనే నిలిచిపోయి ఉన్నాయని దీంతో ఇబ్బందులు పడుతున్నారని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రజా ప్రతినిధుల ద్వారా సమస్యను విన్న విద్యాశాఖ రెండవ అధికారి గంజాయి గెన్ను అసంపూర్తి పాఠశాల భవన నిర్మాణాల పూర్తి దశ చేరువకై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామని చెప్పారు. అదే విధంగా వాతావరణంలో మార్పుల కారణంగా పలు పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల్లో వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఈ తరుణంలో వ్యాధుల అదుపుకై ముందస్తు చర్యల్లో భాగంగా వైద్యాధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వ్యాధులు సోకకుండా అడ్డుకట్ట వేయాలని ప్రజా ప్రతినిధులు కోరారు.

ఈ కార్య క్రమంలో మండల జడ్పిటిసి చటారి జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, లలిత, పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యానభ్యసించే విద్యార్థినీ విద్యార్థులు ఉపా ధ్యాయుల ద్వారా విద్యాబుద్ధులు నేర్చుకోవడానికి అవసరమైన పాఠశాల భవనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రజా ప్రతినిధుల ద్వారా సమస్యను విన్న విద్యాశాఖ రెండవ అధికారి గంజాయి గెన్ను అసంపూర్తి పాఠశాల భవన నిర్మాణాల పూర్తి దశ చేరువకై ప్రత్యేక దృష్టి కేంద్రీ కరిస్తామని చెప్పారు. అదేవిధంగా వాతావరణంలో మార్పుల కారణంగా పలు పంచాయతీల పరిధిలోని వివిధ గ్రామాల్లో వ్యాధులు వ్యాప్తి చెందు తున్నాయని ఈ తరుణంలో వ్యాధుల అదుపుకై ముందస్తు చర్యల్లో భాగంగా వైద్యాధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వ్యాధులు సోకకుండా అడ్డుకట్ట వేయాలని ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ కార్య క్రమంలో మండల జడ్పిటిసి చటారి జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, లలిత, పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణంలో డివిజన్ స్థాయి క్రీడా పోటీలను సోమవారం మెయిన్ రోడ్‌లో గల హైస్కూల్ ప్రాంగణంలో స్థానిక శాసన సభ్యుడు నిమ్మక జయకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని చక్కగా క్రీడలలో పాల్గొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ముందుగా వాలీబాల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండబాబు సంతోష్ కుమార్ అప్పలనాయుడు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌర సమాజ నిర్మాణమే జన విజ్ఞాన వేదిక లక్ష్యం

జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణాజీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఉత్తమ పౌరు సమాజ నిర్మాణమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమని ఆ వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణాజీ అన్నారు. సోమవారం పార్వతీపురంలోని ఆర్కే జూనియర్ కళాశాల, జనహిత డిగ్రీ కళాశాలలో ఆ వేదిక జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది.ఆ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణాజీ విద్యార్థులతో మాట్లాడుతూ రానున్న సమాజమంతా ఉత్తమ పౌరులతో నిండి ఉండాలన్న సంకల్పంతో జనవిజ్ఞాన వేదిక పనిచేస్తుందన్నారు. ప్రజల కోసం సైన్స్ ప్రగతి కోసం సైన్స్ అనే నినాదంతో మూఢాచారాలు మూఢనమ్మకాల స్థానంలో సైన్స్ ను సద్వినియోగ పరచాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గురువుల హితోపదేశాన్ని ఆచరించి లక్ష్యసాధన కోసం శ్రమించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి సామాజిక అంశాల పట్ల చైతన్యవంతుడు కావాలన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు, ప్రముఖ కవి రచయిత గంటేడ గౌరునాయుడు మాట్లాడుతూ సమాచార వాహకాలు లేనప్పుడు చైతన్య ఉద్యమాలు అలల కెరటాల వలె లేచాయన్నారు. భారతదేశంలో జరిగిన స్వాతంత్య్ర పోరాటము నుండి ఇటీవల నేపాల్ లో జరిగిన సంఘటనల వరకు చైతన్యవంతమైన యువత ప్రధాన భూమిక పోషించింది అన్నారు. సమాజం పట్ల విషయపరిజ్ఞానం అవసరమన్నారు. చదువుకున్న విద్యార్థి అంటే పుస్తకాల పురుగు కావడం కాదని, చదివి అంటే ర్యాంకులు కాదని, చదువు అంటే చైతన్యం, విజ్ఞానం, సంస్కారం నేర్చుకోవడం అన్నారు.ఈ సందర్భంగా తాను రాసిన పాటలను ఆలపించి విద్యార్థులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, జి.ప్రశాంత్ కుమార్ తో పాటు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలక రంజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దనాల మౌళి, కోశాధికారి కొండ గౌరి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించండి

విశాలాంధ్ర - చింతపల్లి : ఉద్యోగులు, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చూపుతున్న అలసత్వాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నిరసన గళం వినిపించక తప్పడం లేదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే చంద్రరావు, కే మహేష్ బాబు లు అన్నారు. సోమవారం ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు దేపూరు శశి కుమార్, జోనల్ కార్యదర్శి బౌడు గంగరాజు, గౌరవా ధ్యక్షుడు లోచల చిట్టి నాయుడులు, సహచర ఏపీటీఎఫ్ కమిటీ సభ్యులతో కలిసి తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహసీల్దార్ ఆనందరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని (మెమోరాండం) సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర

ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారంలో అలసత్వాన్ని ప్రదర్శి స్తోందన్నారు. ఆర్థిక బకాయిలు విడుదల చేయడం లోనూ, ఉద్యోగులకు సమయా నుకూ లంగా అందవలసిన ఆర్థిక ప్రయోజనాలు కలించడంలోనూ ప్రభుత్వం ఏ మాత్రం ఉద్యోగ పక్షం వహించడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు, వేతన సవరణలు, కరువు భత్యం మంజూరు చేయడం లేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పైబడినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలు తీర్చకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నామన్నారు. కావున తమ న్యాయమైన డిమాండ్లు పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో నెంబర్ 57ను తక్షణం అమలు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ ను నియమించి ఐఆర్ ప్రకటించాలని, ఈహెచ్ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాలని, అసెస్మెంట్ బుక్లెట్ విధానాలను, యాప్ లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనలకు మాత్రమే పరిమితం చేయాలని, అదే క్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర అన్ని రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించా లంటూ ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ ఆనందరావుకు వినతిపత్రం సమర్పించారు.

కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల బకాయి జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు 2నెలల బకాయి జీతాలు చెల్లించాలనీ గిరిజన ప్రాంతంలో ఆరోగ్య సేవలు అందిస్తూ కొండలు ఎక్కే దిగితే పీహెచ్సీలు జిల్లా ఆసుపత్రులకు పేషెంట్లను గర్భిణీలను తీసుకు వస్తున్నందుకు విపరీతమైన ఆటో చార్జీలు ఖర్చులు అవుతున్నందున నెల జీతాలు చెల్లించాలని ఆశాలతో సమానంగా పనులు చేస్తున్న సిహెచ్డబ్ల్యులను ఆశాలుగా ప్రభుత్వం గుర్తించాలని, ఆశా కాళీ పోస్టుల్లో వీరిని నియమించాలని సెల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది వెంటనే బకాయి చెల్లించే ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ కు ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) యూనియన్ గౌరవాధ్యక్షులు వి.ఇందిర, ప్రధాన కార్యదర్శి ఎం శివాని నాయకులు గౌరీ, లక్ష్మీ కమల, దమయంతి తదితరులు వినతిపత్రం అందజేశారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్‌కు నోటీసు

విశాలాంధ్ర - సాలూరు : పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ పేర్ల విశ్వేశ్వరరావుకు దేవాదయ శాఖ ఇన్‌స్పెక్టర్ రాజకుమారి, ఆలయ ఈఓ టి.రమేష్ నోటీసులు అందజేశారు. వివ రాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన పేర్ల విశ్వేశ్వరరావు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్‌గా ఆగస్టు నెలలో నియమితులై మంత్రి సంధ్యారాణి సమక్షంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. పట్టణంలో బిజెపి నాయకుడిగా ఉన్న విశ్వేశ్వరరావు దేవాదాయ, ధర్మాదాయ శాఖల భూములను చౌకగా కొనుగోలు చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటారని, అటువంటి వ్యక్తికి వెంకటేశ్వర ఆలయ కమిటీ లో సభ్యుడిగా ఎలా నియమిస్తారని ప్రశ్నిస్తూ సామాజిక కార్యకర్త అయిన నైన హరిరెడ్డి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన భూ వివాదాల కేసులు కూడా ఉన్నాయని హరిరెడ్డి పిర్యాదులో పొందు పరిచారు. దీంతో జిల్లా అధికారుల ఆదేశాలమేరకు సోమవారం ఇన్‌స్పెక్టర్ రాజకుమారి, ఈఓ రమేష్ లు పేర్ల విశ్వేశ్వరరావు కు నోటీసులు అందజేశారు.నోటీసు కు రెండు రోజుల్లో సమాధానం ఇస్తానని డైరెక్టర్ పేర్ల విశ్వేశ్వరరావు తెలియజేసినట్లు ఈఓ రమేష్ చెప్పారు.

పాచిపెంట అబ్బాయికి ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్స్ అవార్డు

విశాలాంధ్ర - పాచిపెంట : శ్రీ దాసరి నారాయణ రావు కల్చలర్ అకాడమీ 37వ వర్షకోత్సవంను పురస్కరించు కొని విశాఖపట్నం డాబా గార్డెన్ లో ఉన్న అల్లూరి సీతరామరాజు విజ్ఞాన వేదిక వద్ద ఆదివారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వర్షకోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పలువురు సంస్థ సభ్యులను సన్మానించారు. సాలూరు మీకై.. మేము స్వచ్ఛంద సంస్థలో సేవలు అందిస్తున్న పాచిపెంట మండలం పాచిపెంట గ్రామానికి చెందిన యడ్ల మహేష్ (పండు)తో పాటు మరి కొందరి సంస్థ సభ్యులకు ఘనంగా సన్మానించారు. యడ్ల మహేష్ (పండు)కు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు అందించి, శాలువాతో విశాఖ వారు ఘనంగా సత్కరించారు. అవార్డు అందుకున్న మహేష్‌కు సంస్థ అధ్యక్షులు ఇప్పిలి దిలీప్ కుమార్, సంస్థ సభ్యులు అభినందనలు తెలిపారు. సంస్థలో గత కొన్ని సంవత్సరాలనుండి రక్త దానం, నిత్య అన్నదానం, పేద విద్యార్థులను ఆదుకొనుట, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు వైద్యం కోసం ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందించడం వంటి సేవలును సంస్థ సభ్యుల సహకారంతో చేస్తున్నామని దిలీప్ తెలిపారు. సేవలు అందిస్తున్న సభ్యలకు అవార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు.

1080 మంది విద్యార్థులకు సవర బాస పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏ పరిధిలో 1080 మంది సవరభాష విద్యార్థులకు ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాద్ చేతులు మీదుగా సవర భాషా వాలంటీర్లకు తెలుగు -సవరభాష పుస్తకాలు ఒకొక్క విద్యార్థికి రూట్ -1.,7 పుస్తకాలు రూట్ -2.,7పుస్తకాలు రూట్ -3.,7పుస్తకాలు, 21 పుస్తకాలు చొప్పున 1వ, తరగతి చదువుతున్న 1080 మంది సవర విద్యార్థులకు అందజేయడమైనది అని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏపీవో జి. చిన్న బాబు, డిప్యూటీ డైరెక్టర్ అన్నాదోర, డిప్యూటీ ఈవో జి. రామ మోహనరావు, సీఎంఓ, సిహెచ్. చిరంజీవులు, జీసీడీఓ, ఎ.రాములమ్మ, మరియు సవర భాస వాలంటీర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించండి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో పంచాయతీలో ప్రజలు ఇంటిని,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రాజవొమ్మంగి పంచాయి సర్పంచ్ గొల్లపూడి రమణి తెలిపారు,సీజనల్ వ్యాధులను ఎదుర్కోవలంటే అందరూ శుభ్రత పాటించాలని, వేడి నీటిని మాత్రమే త్రాగలని,చిన్నపాటి జ్వరాలు, వళ్ళు నెప్పులున్న అశ్రద్ధ చేయకుండా వెంటనే హాస్పిటల్‌కి వెళ్లాలని తెలిపారు. సోమవారం ఆమె రాజవొమ్మంగి గొల్లవల్లి వీధి,బీసీ కాలనీ, కొంగర వారి వీధి,కమ్మరపేట, దుర్గానగర్ వంటి ప్రధాన ప్రాంతాలలో డ్రైనేజి పూడిక తీతపనులను దగ్గరుండి పరిశీలించారు.

ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - పాలకొండ : ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేసి డిమాండ్ చేశారు అనంతరము తాసిల్దార్ వారికి వినతి పత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు వాసుదేవరావు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని, పీఆర్సీ ప్రకటించాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని, అధికారం లోకి వచ్చాక వాటిని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు తక్షణమే ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు స్త్రీశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం : నేడు మంగళ వారం నాడు ఉదయం పార్వతీ పురం పాత బస్టాండ్ వద్దఎన్టీఆర్ విగ్రహం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు నియోజక వర్గంలోని మహిళా మణులుతో స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీతో పాటు బంధంవారి రోడ్డులో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు. కావున కూటమి నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు, మహిళలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

శ్రీకృష్ణాష్టమి జన్మదినోత్సవం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోనిశ్రీ రామగిరి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సుందర సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమి వైష్ణవ సంప్రదాయంతో శ్రీకృష్ణ జన్మ దినోత్సవ వేడుకలను

స్వామివారికి ప్రత్యేక పూజలు

ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ మాజీ చైర్మన్ ఆచంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయంలోని ఆలయ ప్రధాన అర్చకులు సావిత్రి పురుషోత్త మాచార్యులు వేద మంత్రాలతో శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో భక్తజన సందోహం మధ్య నిర్వహించారు గ్రామస్తులు భక్తులు పుర ప్రముఖులు స్వామి వారి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చర్యలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేస్తున్నట్లు ఏఓ అవినాష్ తెలిపారు. పలు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా, గ్రోమోర్ కేంద్రం నుండి రైతులకు టోకెన్లు ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టుకి వేతిరేకంగా మహాధర్నా

విశాలాంధ్ర - హుకుంపేట : మండలం లో గల బూర్జ పంచాయతీలో నవయుగ కంపెనీ కోసం నిర్మించే హైడ్రో పవర్ ప్రాజెక్టుకి వేతిరేకంగా పోరాట కమిటీ మరియు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. మెయిన్ రోడ్డులో భారీ ర్యాలీ చేపట్టారు.కార్పొరేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదల చేసిన 51జీ ఓ రద్దు చేయాలని కేంద్ర అటవీశాఖ పర్యావరణ అనుమతులు వెనక్కి తీసుకో వాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. సర్వేలు రాళ్ళు పాతిన వారిపై కేసులు పెట్టలి డ్రోన్లు గస్తీ తిప్పేవారిని గుర్తించి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలినీ. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ గావెల్లి ఆఫీస్ ముందును బయటయించారు. ధర్నాను ఉద్దే శించి ఏఏఆర్ఎం జాతీయనా యకులు అప్పలనరస మాట్లాడు తూరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం భుర్జ పంచాయతీ మజ్జి వలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి ఆగస్టు 28 తేదీన గ్రామ సభ ఏర్పాటు చెయ్యాలనీ నోటీస్ వచ్చిందని ఆయన అన్నారు. భుర్జ పంచాయతీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణము జరిగితే 14 గ్రామంలో 5 వేల మంది ఆది వాసులు జలసమాధి అవుతు న్నారనీ వారు తెలిపారు. ప్రజల ఆగ్రహాన్ని గుర్తించిన అధికార్లు గ్రామ సభ వాయిదా వేసింది అన్నారు. గిరిజనులు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం ఒద్దంటుంటే మళ్ళీ గ్రామసభ ఎందుకని వారు ప్రశ్నించారు.అనంతగిరి జడ్పీటీసీ డి.గంగరాజు మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ జరిగితే భుర్జ పంచాయతీలో నీ14 గ్రామలు సుమారు 5 వేల మంది. ఆదివా సులు జలసమాధి అయ్యే అవకా శం ఉందన్నారు. ఆదివాసీల హక్కులు, చట్టాలకు లోబడి ఏ ప్రాజెక్ట్ ఐనా నిర్మించాలన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి నిర్మిస్తున్న సర్వే రాళ్ళు పగలుగొట్టాలని ఆదివాసులకు పిలుపిచ్చా రు.ఆదివాసీలకు 5 వ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ హక్కులైన పీసా చట్టం, అటవి హక్కుల,1/70 చట్టన్నీ ఉల్లంఘించి ప్రైవేట్ సంస్థ లకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి వేల ఎకరాల అటవి, జీరయితి భూములు కేటాయించడాన్ని తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా మండల కార్యదర్శులు వి బలదేవ్, టి క్రిష్ణరావు మాట్లాడుతూ అనంతగిరి మండలంలో పెదకోట, గుజ్జెలి, చిట్టంపాడు తోపాటు అనేక గ్రామాలు నీట మునిగి పోతుందన్నారు. అదానీ, నవయుగ సంస్థకు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణనికి గుట్టు చప్పుడు లేకుండా అనుమ తులు ఇచ్చి గ్రామంలో సర్వేలు, మార్కింగ్ రాళ్ళు నిర్మిస్తున్నది తక్షణమే సర్వేలు,మార్కింగ్ రాళ్ళు నిర్మినాలు ఆపాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే గ్రామసభలు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. గ్రామాల్లో పోలీస్ పికటింగులు అపాలన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో గ్రామాల్లో ఎవ్వరు సందర్శించిన వారికి తగిన గుణపాఠం తప్పద న్నారు,పోరాట కమిటీ అనుమతి లేకుండా గ్రామాల్లో పోలీసులు రావడానికి వీల్లేదన్నారు.ఈ కార్యక్రమ%శీ% లో సర్పంచ్ మొత్తీ, పోరాట కమిటీ కన్వీనర్ మజ్జి సురేష్.కృష్ణంరాజు,వరుణ్, భుర్జ ఎంపీటీసీ మజ్జి హరి టకమిటి సభ్యులు మజ్జి కృష్ణ మూర్తి హుకుంపేట మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వి.లక్మన్, గిరిజన సంఘం మండల నాయకులు అప్పాలకొండపడాల్ అధిక సంఖ్య గిరిజనులు పాల్గొన్నారు.

రాజేంద్రపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు : రేషన్ లబ్ధి దారులందరికీ సక్రమంగా సరుకులు అందాలని సంకల్పంతోనే క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని రాజేంద్రపాలం సర్పంచ్ ఏటా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రపాలెం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కూటమీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్డుల ద్వారా ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందుతాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంబటినుకాలమ్మ, రెవిన్యూ అధికారి సత్యనారాయణ, జనసేన పార్టీ గౌరవ అధ్యక్షుడు సాగిన బుచ్చిబాబు గ్రామస్తులు కాకర చిన్నారావు కన్యం నూకరాజు పాటి సత్తిబాబు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీరింగ్ డే

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఘనంగా ఇంజనీరింగ్ డే వేడుకలను నిర్వ హించారు. మన్యం జిల్లా పంచాయతీ ఇంజినీరింగ్ కార్యాలయం వద్ద ఇంజి నీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వే శ్వరయ్య జయంతి సందర్భంగా సోమవారం ఇంజినీరింగ్ డే వేడుకలు ఘనంగా జరిపారు. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన. నేటి అధునాతన పోటీ రంగంలో విశ్వేశ్వర ఎంతో అమోఘం అని, ఇంజినీర్లు పంచాయతీ ఇంజినీరింగ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు, కార్యదర్శి చంద్రమౌళి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ప్రధాన కూడలి వద్ద పేదలకు ఆహార ప్యాకెట్లు, జిల్లా ఆసుపత్రి లో రోగులకు పళ్లు, రొట్టెలు, పాలు పంచిపెట్టారు. జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విశ్రాంత డీపీఆర్ఈవో ఎంవీఆర్ కృష్ణాజీ, జిల్లాలో ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కారించాలి

విశాలాంధ్ర - కురుపాం : ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎపిటీఫ్ జిల్లా అధ్యక్షులు మర్రపు మహేష్ డిమాండ్ చేసారు. ఎపిటీఫ్ నిరసన వారంలో భాగంగా సోమవారం కురుపాం మండలంలో ఎపిటీఫ్ బృందం వివిధ పాఠశాలలో పర్యటించింది. ఈ సందర్భంగా మర్రాపు మహేష్ మాట్లాడుతూ నిరసన వారంలో భాగంగా రేపు జిల్లా కేంద్రాలలో ధర్నా నిర్వహించనున్నామని తెలియజేసారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే ఇవ్వాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలని, 12 పిఆర్సి అమలు చేయాలని, అన్ని బకాయిలు విడుదల చేయాలని, యాప్, అసెస్మెంట్ పనులు తప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ భూదేవికి వినతిపత్రం అందజేశారు. ఎపిటిఎఫ్ నాయకులు ఎ.జగదీష్, ఎం.ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ చంద్రశేఖర్‌పై దాడి అమానుషం : ఎపియుడబ్ల్యూజె

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కాకినాడ ఈనాడు రిపోర్టర్ చంద్రశేఖర్‌పై గంజాయి మత్తులో కొందరు సంఘ వ్యతిరేక శక్తులు జరిపిన అమానుష దాడిని ఎపియుడబ్ల్యూజె రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అల్లువాడ కిషోర్, జిల్లా కార్యదర్శి గంగి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. కాకినాడలో గత కొంత కాలంగా గంజాయి విక్రయాలు వినియోగం విచ్చలవిడిగా పెరిగాయన్నారు. ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించినా వ్యవస్థలోని లోపాల కారణంగా దీన్ని అరికట్టలేక పోతున్నారు.ఇప్పటికైనా వ్యవస్థలు మేల్కొనాలన్నారు. ఒక రిపోర్టర్ పైనే బహిరంగంగా దాడి జరిగితే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి అని ఆలోచించాలన్నారు. గంజాయి పై ఉక్కు పాదం మోపాలన్నారు. ఈ క్రమంలో యూనియన్‌లోని జర్నలిస్టులు అందరూ ప్రభుత్వ పోలీసు యంత్రాం గాలకు పూర్తి మద్దతు నిస్తామన్నారు. అలాగే చంద్రశేఖర్ విషయంలో వెంటనే స్పందించి ఆయనకు మెరుగైన వైద్యాన్ని అందించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదివి అకాడమిక్, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో మంచి ప్రతిభ సాధించిన ముగ్గురు బాలికలకు సోమవారంనాడు నగదు బహుమతులను అందజేశారు. సీతానగరంకు చెందిన మాజీసర్పంచ్ లంక రాములు జ్ఞాపకార్థం అతనిభార్య లంక లక్ష్మీ, కుమారులు లంక శ్రీనివాసరావు, లంక రమేష్, రిటైర్డ్ పిఈటీ సుంకరి అప్పారావులు ఈనగదు బహుమతులను అందజేశారు. పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దాసరి శ్రీదేవికు మూడు వేలరూపాయలు, తాన్న ఆవిషకు రెండువేల రూపాయలు,బీజ తేజస్వినికు రెండువేల రూపాయలు నగదును అందజేశారు. ప్రతిఏటా అందజేస్తామని శ్రీనివాసరావు, రమేష్ లుతెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం ఇళ్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు గేదెల నాగరాజు, పి రామకృష్ణ, డి రామారావు, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. తమపాఠశాలలో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు లంక కుటుంబ సభ్యులు నగదు బహుమతులు అందజేయడం పట్ల హెచ్ ఎం ఇళ్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి యాప్ సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కురుపాం : మహిళా భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి యాప్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని శక్తి టీం ఎఎస్ఐ లెంక శ్రీనివాస్ సూచించారు. సోమవారం విజ్ఞాన భారతి స్కూల్, ఎంపీపీ.2 స్కూల్, యకురుపాం, ఏపీ మోడల్ స్కూల్ మరియు కళాశాల విద్యార్థులకి అవగాహన కల్పించారు. ఈగల్ టీం, మహిళల భద్రత శక్తి యాప్, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ గేమ్స్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్1930,ఫోక్సోయాక్ట్ మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థినికి శక్తి యాప్ డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ దాని యొక్క ఉపయోగం అందులో ఉండే 11 ఫ్యూచర్స్ గురించి వివరిస్తూ వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి చోటా ధైర్యంగా తమకి ఏ సమస్య వచ్చినా ఈ శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112 మరియు వాట్సాప్ నంబర్ 7993485111 కి ఫోన్ చేయాలని తెలిపారు. కానిస్టేబుల్ పద్మ సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వండి

విశాలాంధ్ర - సీతంపేట : మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలను గత ప్రభుత్వం అదర బాదరగా ప్రారంభించారు, అప్పటి నుండి కళాశాలలో సబ్జెక్టు లెక్చరర్స్ లేరు తరగతి గదులు లేవు మధ్యలో కళాశాల మూసివేస్తామని కూడా చెప్పటం జరిగింది విషయాన్నీ టీడీపీ ఇంచార్జ్ పడాల. భూదేవి తెలుసుకుని జూనియర్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవర్ సిప్నల్ జగన్నాద్ ను చాంబర్లో కలిశారు. ప్రాజెక్ట్ అధికారితో చర్చించి కాలేజీలో మొత్తం విద్యార్థులు 70 మంది వున్నారని మధ్యలో ఇబ్బంది కలిగితే ఎలా చదువులు కొనసాగిస్తారని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది జూనియర్ కళాశాల కొనసాగించాలని కోరారు. ప్రస్తుతం అధ్యాపకుల కొరతతో విద్యార్థులు క్లాసులు లేక చాలా నష్ట పోతున్నారని పిఓ కు గ్రీవెన్స్ లో కలసి సమస్యను వివరించారు. వెంటనే లెక్చరర్స్‌ని నియామకం చేయాలనీ కోరారు. మాజీ జడ్పీటీసీ పాలక రాజబాబు, సవర కూర్మారావు, దిలీప్ పాల్గొన్నారు.

భాసూరు నీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చేబోదుల లక్ష్మీనారాయణను పరామర్శించిన ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు



విశాలాంధ్ర - పాలకొండ : ఇటీవల కాలంలో ఎడమకాలి మోకాలు చిప్ప మార్పిడి శాస్త్ర చికిత్స చేసుకున్న బాసూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మరియు తోటపల్లి కాలువల ఆధునీకరణ పనుల సాధన సమితి అధ్య క్షులైన చేబోదుల లక్ష్మీ నారాయణను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి మరియు తోటపల్లి కాలువల ఆధునీకరణ పనుల సాధన సమితి కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆయన ఇంటి వద్ద సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులు కోసం జరిగిన ఉద్యమంలో రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుపుకొని చాలా చొరవతో పనిచేశారని, మండుటెండల్లోన వర్షాలను కూడా లెక్కచేయకుండా తోటపల్లి కాల వాలపై తిరిగి సమస్యను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఎంతో చొరవతో కటిక చలిలో కూడా రైతులతో గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి కాలువాలపై తిరిగామని ఈ సందర్భంగా అప్పలనాయుడు గుర్తు చేస్తూ ఆయన ఆరోగ్యంతో త్వరితగతిన కోలుకోవాలని కోరారు. లక్ష్మీనారాయణ ను పరామర్శించిన వారిలో విశ్రాంత ఉద్యోగ సంఘాల నాయకులు కనపాక చౌదరి నాయుడు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు, బీసీ నాయుడు తదితరులు ఉన్నారు.

జనసేనలోకి 40 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - వీరఘట్టం : మండలంలోని పాలమిట్ట పంచాయితీ సీపీ స్వార్ పేటకు చెందిన 40కుటుంబాలు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరాయి. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే జయకృష్ణకు సీపీస్వార్ పేట గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. 40 కుటుంబాలను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. జనసేన ఆశయాలు కూటమి ప్రభుత్వ విధానాలు నచ్చి తాము కుటుంబాలతో పాటు పార్టీలో జాయిన్ అయినట్టు ఆ కుటుంబాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయకృష్ణతో పాటు కృష్ణంనాయుడు, ఉదయాన ఉదయ్ మరియు ఇతర కూటమి నేతలు పెద్ద ఎత్తున హాజరై వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలు పరిశీలన

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండలం లోని దుద్దుఖల్లు పంచాయతీలో గల జీవా రైతుల ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలను డీడీఎం దినేష్ కుమార్ రెడ్డి పరిశీలించారు. బుడ్డెంఖర్జ గ్రామంలో పేకాపు భాగ్యలక్ష్మి మామిడిలో వేసిన అంతర పంటలు వేరుసెనగ, వంగ, చిక్కుడు, బెండ, కంద, పసుపు, అల్లం, పైనాపిల్ మొదలైనవి పరిశీలించారు వీటితో పాటుగా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా నాటు కోళ్ల పెంపకం పరిశీలించి వారి ఆదాయ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పేకాపు రామారావు యొక్క దేశీయ కూరగాయల విత్తనోత్పత్తి పంటల నమూనా పరిశీలించారు. ప్రతి రైతు వారి పంటలకు కావలసిన విత్తనాలను వారే స్వయంగా పండించుకోవడం వలన నాణ్యమైన విత్తనంతో పాటు పురుగులు, తెగుళ్ల సమస్య తగ్గుతుందని, చాలా వరకు ఖర్చు మిగులుతుందని తెలిపారు. దేశీయ / నాటు విత్తనాలకు పురుగులను, తెగుళ్లను తట్టుకునే శక్తితో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే శక్తి సహజంగా ఉంటుందని దీనివలన పురుగులు తెగుళ్ల నియంత్రణకు వెచ్చించే అనవసర ఖర్చులను రైతులు మిగుల్చు కోగలతారని తెలిపారు. అనంతరం చింతలపాడు గ్రామంలో జీడిలో పలు రకాల అంతర పంటలను సాగు చేస్తున్న పువ్వల పూర్ణమ్మ క్షేత్రాన్ని పరిశీలించి అభినందించారు. పూర్ణమ్మ ముక్త కంఠంలో రసాయనాల వలన ఫలితం లేదని ప్రకృతి వ్యవసాయ విధానాలతోనే నాణ్యమైన సురక్షిత ఆహారం పొందగలమని చెప్పడంతో ఆమెను అభినందించారు. పూర్ణమ్మ జీడిలో వేసిన చిక్కుడు, బబ్బుర్లు, బెండ,వంగ, మిరప, వేరుసెనగ, కంది మరియు రాగి పంటలను పరిశీలించి రైతులందరూ ఈవిధంగా చేసుకోవాలని సూచించారు. తోయక బేసు, జీలకర్ర నరేశ్ అమలు చేస్తున్న కరువు నివారిత పంటల నమూనా, శ్రీ రాగి, పంటల నమూనా, ద్రవజీవామృతం తయారీలను చూసి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేలా వివిధ పంటల నమూనాలు రూపొందించడం ద్వారా వారి ఆదాయాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. విత్తనాల కొరకు ఎవరి పైనా ఆధార పడకుండా స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవాలని కోరారు. శ్రీ వరి లాంటి విధానాలు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందేందుకు సహకరిస్తాయని వీటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానాలలో శ్రమ ఎక్కువ ఉన్నప్పటికీ ఆరోగ్య పరిరక్షణకు ఇదొక్కటే మార్గమని డీడీఎం అన్నారు. జట్టు ట్రస్టు ద్వారా చాలా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరిం చేందుకు బడి నుండి పొలం బడికి కార్యక్రమం చాలా బాగుందని, చిన్నారి విద్యార్థులంతా చాలా చురుకుగా ప్రకృతి వ్యవసాయ విధానాలు చెప్పడం, ఆచరించడం చాలా ఆనందాన్నిస్తోంది అన్నారు. ఈ సందర్భంగా చింతలపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులను తమ ఇంట్లో పెద్దవారికి ప్రకృతి వ్యవసాయ విధానాలు నేర్పాలని ఫలితంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడానికి కృషి చేయాలని కోరారు. వీరితో పాటు జీవా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి. ప్రభోదు, జట్టు ట్రస్టు ప్రతినిధి పెదపెంకి ఉమా మహేశ్వరి, జీవా రైతులు పాల్గొన్నారు.

రైలులో పోలీసుల విస్తృత తనిఖీలు

గంజాయి రవాణాపై సోదాలు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : రాష్ట్రంలో ఎక్కడ కూడా గంజాయి వాడకం గాని రవాణా గాని చివరకు వాసన గాని రాకూడదు అన్న సంకల్పంతో పోలీసు వ్యవస్థ ముమ్మర జాయింట్ తనిఖీలు నిర్వహించింది. ఒరిస్సా రాష్ట్రం నుంచి అత్యధికంగా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడుతున్న సంఘటనలు అధికం. ఈ నేపథ్యంలో రోడ్డు మార్గంలోనే కాకుండా రైలు మార్గంలో కూడా ఎక్కడ గంజాయి అక్రమ రవాణా జరగకూడదన్న రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాల మేరకు సోమవారం మూకుమ్మడి ఉమ్మడి దాడులు రైలులో నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా దారుల గుండెల్లో రైళ్లు పరిగెను తీర్చాలన్న ఉద్దేశంతోనే పోలీస్ శాఖ ఆదేశాల మేరకు రాయపూర్ పాసింజర్ లో ఒక్కసారిగా సోదాలు చేశారు ప్రతి ప్రయాణికున్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి వారి వెంట ఉన్న బ్యాగులను ఇతర సామాగ్రిని పోలీస్ జాగిలాలతో పరిశీలించారు. రైల్లో జరిగిన ఈ సోదాల్లో జి ఆర్ పి ఆర్పిఎఫ్ బాక్స్ స్థానిక రూరల్ ఎస్సై సంతోషి సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇటువంటి మత్తు పదార్థాలు లభించి నప్పటికీ ఇటువంటి ఆకస్మిక సోదరుల వల్ల గంజా రవణాదారుల్లో గుండెల్లో రైళ్లు పరిగెడతాయని పోలీసులు పేర్కొన్నారు.

జిల్లాలో స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర - బెలగాం : ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా ప్రారంబించనున్న "స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం అన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో ఈనెల 17వ తేదీ బుధవారం నుండి అక్టోబర్ 10వ తేదీ శుక్రవారం వరకు నిర్వహించబడునని డిసిహెచ్ఎస్ డా. గొర్లి నాగభూషణరావు తెలిపారు. అందులో బాగంగా పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఈనెల 17తేదీన మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించబడునని, ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళల కోసం ఎన్.సి.డిల స్క్రీనింగ్, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్తన క్యాన్సర్ గర్భాశయ ముఖ క్యాన్సర్, క్షయవ్యాధి (టిబి) స్క్రీనింగ్, రక్తహీనత (ఎనీమియా) స్క్రీనింగ్, యువతులు మహిళల కోసం కౌన్సెలింగ్ సేవలు, సికిల్ సెల్ స్క్రీనింగ్ కౌన్సెలింగ్ సేవలు, మహిళలకు గర్భిణీ స్త్రీల కోసం గర్భధారణ సంరక్షణ (ఎ.ఎన్.సి)తనిఖీలు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు సహా, గర్భధారణ సమయంలో ఆహారం సంరక్షణపై కౌన్సెలింగ్, మరియు తల్లి-శిశు సంరక్షణ (ఎంసిపి) కార్డుల పంపిణీ, ప్రతిరక్షణ సేవలు (ఇమ్యునైజేషన్ సర్వీసెస్) పిల్లలకు అందించబడునని అన్నారు. ఆరోగ్య అవగాహన సదస్సులు, మానిక ఆరోగ్యం %ు% పోషణపై, యువతులు మరియు మహిళల కోసం ప్రత్యేకమని, పోషణ కౌన్సెలింగ్ మరియు వెల్నెస్ సెషన్లు, మెగా రక్తదానం శిబిరం, ఆయుష్మాన్ భారత్ (పిఎంజెఎవై) నమోదు, నిక్షయ మిత్ర వాలంటీర్ల నమోదు, ఆయుష్ క్లినిక్, కౌమార బాలికలలో వచ్చే ఋతు సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించబడునని కావున ఈ యొక్క సదావకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకోవలసిందిగా డా. నాగభూషణరావు కోరారు.

వరిలో సరికొత్త అంతర పంటల ప్రయోగం : తిరుపతిరావు

విశాలాంధ్ర - పాచిపెంట : అంతర పంటలను ఎక్కువగా ఆరుతడి లేదా మెట్టు వ్యవసాయంలో ఎక్కువగా వేస్తారు కానీ ప్రకృతి సేద్య సిఆర్పి కొండేటి సురేష్ అమ్మ వలసలో తన రెండు ఎకరాల వరి పొలంలో సరికొత్తగా అంతర్ పంటల ప్రయోగాన్ని చేస్తున్నారు .ఈ ప్రయోగాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు మాట్లాడుతూ సాధారణంగా అంతర పంటలు అదనపు ఆదాయాన్ని పొందడం కోసం రైతులు వేస్తున్నారని కానీ వరి పంటలో ఎలాంటి రసాయన ఎరువులు వేయకుండా మినుము పెసర ఉలవ గోంగూర తోటకూర విత్తనాలను చల్లి నెల రోజుల తర్వాత కొనోవేడర్ సహాయంతో మట్టిలోనికి కలిపి వేసినట్లయితే పంటకు కావలసిన అన్ని పోషకాలు అందుతాయని తెలిపారు. ఈ ప్రయోగానికి ముందుగా పొలాన్ని బురద పదును లో దమ్ము చేసి నీరు నిలవ లేకుండా చేసి వరుసలలో నాట్లు వేసుకోవాలని లేదా డ్రమ్స్ సీడర్ సహాయంతో విత్తుకోవాలని తెలిపారు పొలం గట్లపై వంథ్ల మొక్కలు వేసుకుని ద్రవ జీవామృతం కుండీలను ఏర్పాటు చేసుకొని ఆ కుండీలపై పందిరి వేసి పాదు కూరగాయలను వేసుకుంటే ద్రవ జీవామృతానికి నీడనిస్తూ కూరగాయలు కూడా లభిస్తాయని తెలిపారు అదనపు ఆదాయాన్ని పొందడంతో పాటుగా భూ సారాన్ని పెంచే దిశగా ఈ ప్రయోగం పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ విజయ్ పాల్గొన్నారు

శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా వైష్ణవ శ్రీకృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక శ్రీవేణు గోపాలస్వామిఆలయంలో సోమవారం నాడు వైష్ణవ కృష్ణాష్టమి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకంతోపాటు విష్ణు సహస్ర నామార్చన నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహించారు. వేద మంత్రాల సాక్షిగా భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఉట్టికొట్టేటు వంటి కార్యక్రమంను నిర్వహించారు. పూజలు అనం తరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చిన్నారులు గోపికల వేషధారణ ధరించి అందరినీ ఆకట్టుకునేలా చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానఅర్చకులు వీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులు, టీటీడీ ధర్మకర్త శ్రీనివాస రావు, పవన్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి శ్రీకర్లు అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతి దంపతులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాలు

విశాలాంధ్ర - అనంతగిరి : జిల్లా వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి లేదా డెక్కజడుపు వ్యాధి నివారణ కార్యక్రమం ఈనెల 15వ తారీకు నుండి అక్టోబర్ నెల 15 తారీకు వరకు జిల్లాలోని 22 మండలంలోని నాలుగు నెలలు పైబడిన పశు వులు మరియు గేదె జాతులకు వ్యాధి నిరోధక టీకాలు నాలుగు లక్షల 60 వేల డోసులు వేయ దానికి కార్యచరణ రూపొందించడం జరిగింది. ఇందులో భాగంగా, ఈరోజు అనంతగిరి మండలం బంగారమ్మ పేట మరియు పూలుగుడ గ్రామంలో పర్యటించి టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించడమైనది. పశువులలో ఈ గాలికుంటు వ్యాధి సోకితే 104 డిగ్రీల ఫారన్ హీట్ జ్వరం , నోటిలో, నాలుకపై , పెదవులపై, దంతాల ప్యాడ్ పై , కాళ్లు మరియు పాలు ఇచ్చే స్థనాలపై పుండ్లు ఏర్పడతాయి. వ్యాధి తీవ్రత వల్ల ఆకలితగ్గి జీవులు నీరసించి పాల ఉత్పత్తి తగ్గుతుంది తద్వారా రైతుకు ఆర్థికంగా నష్టం చేకూరుతుంది.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి

ఎన్.సి.డి పీఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర - బెలగాం : దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ఏమేరకు మెరుగు పడుతుందో వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. సీతానగరం మండలం బూర్జ గ్రామంలో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. అక్కడ నిర్వహించిన సంచార చికిత్సా శిబిరంలో రోగులకు చేపడుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. రక్తపోటు, మధుమేహం మొదలగు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి వైద్య సిబ్బంది చేపడుతున్న వైద్య పరీక్షలను ఆయన పరిశీలించారు. పరీక్షల నివేదికలను గమనించి, మందులు వినియోగిస్తున్న విధానం, ఆహార నియమాలు, జీవనశైలిపై వారిని అడిగి తెలుసు కున్నారు. ప్రతీ నెలా పరీక్షల నివేదికలను పరిశీలించి ఏ మేరకు బీపీ, షుగరు అదుపులో ఉంటు న్నాయో వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. ఓపి మరియు ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, వినియోగం ఎప్పటికపుడు చూసుకోవాలన్నారు. సంచార చికిత్సా వివరాలు అదేరోజు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలని డిఈఓ,వైద్య సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో ఆరోగ్య సర్వేలు చేపడుతూ సకాలంలో వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, త్రాగునీటి పరీక్షలను ప్రతీ వారం నిర్వహించాలని సూచించారు. అంగన్వాడీ, స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ లో 4డిలు, ఇతర ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే వెంటనే తగు చికిత్సకై కార్యాచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వరలక్ష్మీ, వైద్యసిబ్బంది గాయత్రి, 104 సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

రక్తదానం చేయడం ఆరోగ్యదాయకం. మరొకరికి ప్రాణాధారం

విశాలాంధ్ర - చింతపల్లి : రక్తదానం చేయడం ఆరోగ్య దాయకమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. కళాశాలలో మార్చి 22న రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన 54 మంది విద్యార్థిని, విద్యార్థులకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా మెడికల్ అధికారి, రెడ్ క్రాస్ నోడల్ అధికారి సంతకాలతో కూడిన ధ్రువపత్రాలను సోమవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని, రక్తం దానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం చేసిన వాళ్ళమవడంతో పాటు మనకు కూడా మరలా మంచి రక్తం చేరడం, మంచి ఆరోగ్యం సంప్రాప్తించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఆరోగ్యమైనటువంటి విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస పాత్రుడు, డాక్టర్ డి.కెజియ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల దరఖాస్తుల పునఃపరిశీలన

విశాలాంధ్ర - మక్కువ : ఇంటి స్థలాల కొరకు చేసుకున్న దరఖాస్తులను పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి పునఃపరిశీలించారు. సోమవారం మక్కువ మండలంలోని కవిరివల్లి, వెంకటభైరి పురం, మక్కువ గ్రామానికి చెందిన కొందరు తమకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ ఇదివరకు దరఖాస్తు చేసుకున్నారు. అందులో వాస్తవాలను తెలుసుకొని, అర్హత గల దరఖాస్తులను పరిశీలించి నివేదిక సిద్ధం చేసే ప్రక్రియలో భాగంగా ఆమె క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో ఆమె మాట్లాడుతూ అర్హులకు తప్పకుండా సంక్షేమ ఫలాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని ఆమె గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, ఇతర సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠపురంను ఏజెన్సీ మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని నీలకంఠ పురంను ఏజెన్సీ మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ జెఎసి సోమవారం భారీ ర్యాలీ వివిధ గిరిజన సంఘాలుతో నిర్వహించాయి. అత్యంత పొడవైన మండలం కురుపాం కావడం తో గిరిజన ప్రాంతాల్లో నుంచి ఏచిన్న అవసరం పడిన సుమారు 40 కిలో మీటర్ల దూరంగా ఉన్న కురుపాం వెళ్ళాల్సిన ఉందని సకాలంలో అధికారులు పని పూర్తి చేస్తే పరవాలేదు. లేదంటే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు తప్పటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేసే యోచనలో ఉన్న సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలు కష్టాలను గుర్తించి నూతన మండలం గా నీలకంఠ పురం ను ప్రకటించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించామని నీలకంఠ పురం సర్పంచ్ అడ్డాకుల మన్మథ రావు ,మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్ ,మాజీ ఎంపీపీ హిమరిక నీలకంఠం పాల్గొన్నారు.

స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో 60 లీటర్ల నాటుసారా పట్టివేత

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నిడగల్లు పంచాయతీలో జగన్నాధపురం గ్రామమందు స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం విజయవాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.సురేష్ వారి సిబ్బందితో కలిసి దాడులుచేసి పార్వతీపురం మండలం, బాలగుడబ గ్రామానికి చెందిన వండాన కిరణ్ అనే అసామిని 60 లీటర్లునాటుసారాయితో పట్టుకొని అరెస్ట్ చేసి, సీతానగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌కి అప్పగించారు. సీతానగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి కేసు నమోదుచేసి బొబ్బిలి కోర్టు నందు రిమాండ్ కొరకు హాజరు పరిచి సబ్ జైలు బొబ్బిలికి తరలించడం జరిగిందని తెలిపారు.

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : సోమవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన 4వ కలెక్టర్ల కాన్ఫరెన్సు అమరావతి సచివాలయం ఐదో బ్లాక్‌లో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో శనివారం కొత్తగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్లు మానవీయకోణంలో పనిచేయండని, క్షేత్రస్థాయిలో పర్యటించండని సీఎం చంద్రబాబునాయుడు దిశ నిర్దేశాన్ని చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్...డబుల్ డిజిట్ గ్రోత్,వారసత్వ ఆస్తులను ఆక్రమించే వాళ్ల ఆటలు కట్టించాలని, జీఎస్టీ సంస్కరణల ఫలాలు అందరికీ అందాలనిసీఎం దిశానిర్దేశం చేశారు. తొలిరోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటుకేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏవిధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజల తరుపున, క్యాబినెట్ తరపున శుభాభినందనలు తెలిపారు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని,జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యతని, ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లేనని తెలిపారు.డబుల్ ఇంజన్ సర్కార్- డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నామని, భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి అచ్చెన్నాయుడుకు, జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని వైద్యాధికారులపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి : సమయపాలన పాటించని వైద్యాధికారులతో రోగులకు కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెదేపా సీనియర్ నాయకుడు కిముదు లక్ష్మయ్య అన్నారు. ఆ పార్టీ నాయకులతో కలసి సోమవారం ఆంధ్ర కశ్మీర్ లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు సకాలంలో ఆసుపత్రికి రావడంలేదని గ్రహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సకాలంలో వైద్యులు రావడంలేదని దాని వలన రోగులకు కొత్త సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పైబడినప్పటికీ కొంతమంది ఉద్యోగులు గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తున్నారని, ఉద్యోగ నిర్వహణకు సకాలంలో చేరుకోవడం లేదని ఆయన ఆరోపించారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలకై డిమాండ్ చేయవలసి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

17న జిల్లాస్థాయి ఎస్సీ సామాజిక వర్గం విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఈనెల 17వ తేదీన జిల్లాస్థాయి ఎస్సీ సామాజిక వర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని సామాజిక నేతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కోల సుధాకర్ అధ్యక్షతన స్థానిక కౌన్సిలర్ సభ్యులు ఎన్ సుధీర్, వి నేతాజీల సౌజన్యంతో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వీశెట్టి శ్రీనివాసరావు ప్రత్యేక ఆహ్వాంతో నియోజకవర్గ ఎస్సీ సామాజికవర్గానికి చెందిన పురపాలక సంఘం, మూడు మండలాలు వైయస్సార్సీ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగినదన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తేదీ 17 అనగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలో గల టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల ఆర్య వైశ్య కళ్యాణ మండలంలో జిల్లా పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగును అని ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర వైసీపీ యస్సి సెల్ అధ్యక్షులు టీ జె ఆర్ సుధాకర్ బాబు పాల్గొంటున్నారన్నారు. కావున ఈ ముఖ్య సమావేశమునకు మన నియోజకవర్గ పరిధిలో గల జిల్లా ఎస్సీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయి పార్టీ కమిటీలో వివిధ హోదాలో గల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు అంతా ప్రతీ గ్రామం, వార్డుల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ అనుబంధ విభాగం కార్యదర్శి గండి భాగ్యలక్ష్మి, స్టేట్ ఆర్.టి.ఐ వింగ్ కార్యదర్శి దేవుపల్లి నాగరాజు, మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు చేరుకుబిల్లి గంగరాజు, కురమాన శ్రీనివాసరావు, కోలా క్రాంతి, జె శివుడు, సీనియర్ నాయకులు గండి లక్ష్మీ, గండి ప్రభావతి, చింతగడ లక్ష్మీ, అలజంగి జితేంద్ర, చింతాడ రాజేష్, హరియాల ఆనంద్, జొన్నాడ శ్రీకాంత్, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల దోపిడీపై విచారణ జరిపించాలి : ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్

విశాలాంధ్ర - కూనవరం : టేకులబోరు గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ఆదివాసి బిడ్డ కట్టం రాజమ్మ మరణానంతరం నిబంధనల ప్రకారం ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించి సర్పంచ్‌ని ఎన్నుకోవాలి కానీ కూనవరం పంచాయతీలో ఆ విధమైనటువంటి చర్యలు జరగలేదని అన్నారు. అంతేకాక రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ ఒక నాన్ ట్రైబల్ అయిన హేమంత్(వైస్ సర్పంచ్) అనే వ్యక్తిని ఎలక్షన్స్ లేకుండా పూర్తిస్థాయి సర్పంచ్ గా బాధ్యతలు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. చింతూరు ఐటీడీఏ పీవో అలాగే జిల్లా కలెక్టర్ కి ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని పరిస్థితి.దీని మూలాన కూనవరం పంచాయతీలో అభివృద్ధి కోసం మంజూరైన నిధులు అభివృద్ధి పనులకు ఉపయోగించ కుండానే, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు గతంలో పని చేసిన సురేష్ అనే కార్యదర్శి మరియు ప్రస్తుతం సర్పంచ్ గా పనిచేస్తున్న హేమంత్ అనే వ్యక్తులు తప్పుడు మార్గంలో బిల్స్ చేసి దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. పైప్ లైన్, డ్రింకింగ్ వాటర్, పంచాయతీలోని జల్ జీవన్ మిషన్ పనులు వంటివి జరగకుండానే జరిపినట్లు బిల్స్ చేసుకొని ఆ సొమ్మును మొత్తం దోచుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అంతేకాక వరదల సమయంలో విడుదలైన నిధులు భారీ స్థాయిలో కుంభకోణం జరిగిందని, 2022, 2023, 2024 వరదలకు సంబంధించిన అభివృద్ధి పనులు శానిటైజేషన్ పనులకు విడుదలైన నిధులు సర్పంచ్ హేమంత్ సమక్షంలోనే గోల్మాల్ జరిగాయని ఈ మూడు సంవత్సరాల్లో వచ్చిన వరదలకు ఒకే రకమైన నిధులు వినియోగం బిల్స్ చూపించడం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. 2025లో ఇటీవల వచ్చిన వరదలకు సంబంధించి శానిటేషన్ బిల్స్ కూడా తప్పుడు మార్గంలో డ్రా చేసుకున్నారని ఆయన అన్నారు. ఒకటి రెండుచోట్ల మాత్రమే పై పైన శానిటేషన్ పనులు చేపట్టి పంచాయతీ మొత్తం చేసినట్లు బిల్స్ డ్రా చేయడం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పంచాయతీకి సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలన్న నిధులు వినియోగం జరగాలన్న పంచాయతీ తీర్మానం జరగాలని కానీ గతంలో పనిచేసిన పంచాయతీ సెక్రటరీ సురేష్ ప్రస్తుతం సర్పంచ్ గా ఉన్న హేమంత్ ఆ రకమైనటువంటి కార్యక్రమాలు ఏవి చేయకుండానే ఏకపక్షంగా వ్యవహరించి నిధులు దుర్వినియోగం కి పాల్పడ్డారని ఆయన అన్నారు. రేవు పాటకు సంబంధించి కూడా పూర్తిస్థాయిలో అవినీతి జరుగుతుందని ఆ పాటకు సంబంధించిన సొమ్ము సక్రమంగా ప్రభుత్వానికి చేరటం లేదని దానికి ఏ రకమైనటువంటి అకౌంట్ లేదని ఆయన విమర్శించారు. రుద్రం కోట పంచాయతీ పూర్తిస్థాయి ఎకౌంటబిలిటీ చూపిస్తా ఉంటే కూనవరం పంచాయతీ మాత్రం అందుకు విరుద్ధంగా ఉందని నిధులు లావాదేవులు లిక్విడ్ క్యాష్ గా చేతులు మారుతున్నాయి తప్ప ప్రభుత్వ అకౌంట్లో పడటం లేదని ఆయన ఆరోపించారు. అలాగే వేరే పంచాయతీలలో వేసిన మోటార్స్ ను కూనవరం పంచాయతీలు వేసినట్లు వేరే పంచాయతీలో మోటర్ ఫోటోలను తీసి కూనవరం పంచాయతీ పరిధిలో వేసినట్లు నిధులు దోచుకున్నారని ఆయన అన్నారు. ఈ అవినీతి బాగోతం అంతా ఎక్కడ బయటపడుతుందో అని కూనవరం పంచాయతీ నుంచి ట్రాన్స్ఫర్ అయిన పాత సెక్రటరీ సురేష్ కొత్తగా వచ్చినటువంటి సెక్రటరీకి ఎటువంటి లెక్కలు చెప్పకుండా బాధ్యతలు చెప్పకుండా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా సర్పంచ్ పదవి అనుభవిస్తున్న నాన్ ట్రైబల్ హేమంత్ పై, మరియు ఎలక్షన్స్ ద్వారా గెలుపొందిన సర్పంచ్ మరణానంతరం ఆరు నెలల్లో ఎలక్షన్ నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులపై రాజ్యాంగ ధిక్కరణ కేసు నమోదు చేయాలని, పంచాయతీ నిధులను అభివృద్ధికి ఉపయోగించకుండానే అభివృద్ధి పనులు చేపట్టినట్లు తప్పుడు లెక్కలు చూపించి బినామీల పేరుతోటి బిల్స్ చేయించిన సర్పంచ్ హేమంత్ మరియు పంచాయతీ సెక్రెటరీ సురేష్ పై క్రిమినల్ కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అవినీతి బాగోతం మొత్తం బయట పడాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించి కూనవరం పంచాయతీ అవినీతిపై సిబిసిఐడి ఎంక్వైరీ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఈ విషయాన్ని తేలిగ్గా వదిలిపెట్టదని అక్రమ దారులకు శిక్ష పడే వరకు ప్రజలను మమేకం చేసి ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ కారం సంధ్య, గుజ్జ కమల, కార్యకర్తలు కట్టం వెంకటేష్, కుంజా శ్రీను, ముర్రం.చిన్నయ్య, బొడ్డు అనిల్, మడకం గోపి, పూనెం కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డివానివలస గ్రామ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని రామవరం పంచాయతీలోగల రెడ్డివానివలస గ్రామానికి సంబంధించి సమస్యలు తక్షణం పరిష్కరించాలని, అలాగే పంచాయతీ నిధులు గ్రామానికి కేటాయించి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కోరుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం వద్ద గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఇంచార్జి ఎంపిడిఓ కుమార్ వర్మకు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డి లక్ష్మును నాయుడు, రమణమూర్తి, ఈశ్వరరావు పాల్గొన్నారు.